# అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

## సింగారం గ్రామ సర్పంచ్ గుర్రాల పరమేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని సింగారం గ్రామ సర్పంచ్ గుర్రాల పరమేష్ అన్నారు. గురువారం మండలంలోని సింగారం గ్రామంలో ప్రజా పాలన ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు దరఖాస్తు చేసిన తర్వాత రశీదు తీసుకోవాలని సూచించారు. అధికారులు ఒకటికి రెండుసార్లు దరఖాస్తు ఫారాలను పరిశీలించాలన్నారు. అనంతరం సీఎం సందేశాన్ని లబ్ధిదారులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్. భాస్కర్ డిప్యూటీ తహసిల్దార్ నేలపట్ల నరేష్,విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక,ఏఎస్సై ఖలీల్,గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు, గ్రామ ఉప సర్పంచ్ వట్టి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోలగొని సైదులు,వార్డ్ సభ్యులు కుంభం అండాలు, గుర్రాల సురేష్, మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్, మాజీ ఉప సర్పంచ్ జంగం రాములు, మాజీ వార్డ్ సభ్యులు కుంభం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి, నాయకులు సోమగొని రమేష్, కుంభం రాంరెడ్డి, కట్టుముల్ల నారాయణ రెడ్డి, పగిల్ల శ్రీనివాస్, ఉప్పునూతల లింగ స్వామీ, కోడి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పదవీకాలం పొడిగించాలి

## మునుగోడు సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షుడు మిర్యాల వెంకన్న

మునుగోడు, మేజర్‌న్యూస్ : సర్పంచుల పదవీ కాలం పొడిగించాలి అని మునుగోడు సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షుడు మిర్యాల వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు అందరూ అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అప్పులకు గురై కొంతమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నరని అవేదన వ్యక్తం చేశారు. కొంతమంది సర్పంచులు రాజీనామా లు చేసి నిధులు లేక ప్రజలలో వారి విలువలను పోగొట్టుకొని అనేకమైన ఇబ్బం దులు ఎదుర్కొన్నారు అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు గెలిచిన తర్వాత ఒక పది మాసాల వరకు చెక్ పవర్ సర్పంచులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు.అనంతరం ఉప సర్పంచులకు జాయింట్ చెక్ పవర్ చేయడం వలన సర్పంచులు ఉప సర్పంచులు వేర్వేరు పార్టీలు కావడం వలన ప్రతి గ్రామాల్లో కక్ష్య సాధింపులుగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేయటంలో విఫలమయ్యారు అన్నారు. అదేవిధంగా ఒక సంవత్సరం పాటు కరోనా రావడంతో గ్రామాలను అభివృద్ధి చేయలేకపోయాం అన్నారు.సుమారు ఒక సంవత్సరం 6 నెలల నుండి స్టేట్ ఫైనాన్స్ నిధులు పూర్తిగా రాక అభివృద్ధి చేయక అప్పులతో ప్రజలతొని చివాట్లకు గురికాక తప్పలేదు అని పేర్కొన్నారు.సర్పంచ్ ల బాధలు కష్టాలు చూసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో రావడం సంతోషంగా ఉన్నదని అధికారంలోకి వస్తే సర్పంచుల కష్టాలు తీరుస్తానని మాకు ధైర్యం చెప్పారని గుర్తుకు చేశారు.ప్రస్తుతం సర్పంచుల ఎన్నికలు సరైన సమయంలో జరగకుండ పార్లమెంట్ ఎన్నికల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగే సూచనలు ఉన్నాయి కావున రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్పంచ్ల బాధలను అర్థం చేసుకొని సర్పంచ్ ఎన్నికలు జరిగేదాకా ప్రస్తుత సర్పంచులకే పర్సనల్ ఇన్చార్జిగా అవకాశం ఇవ్వాలని స్పెషల్ ఆఫీసర్లను లేకుండా సర్పంచులకే చార్జి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.





# అర్హులైన లబ్ధిదారులు ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల వీరేష్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః అర్హులైన లబ్ధిదారులు ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆవుల వీరేష్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలంలోని మాధవరాయినిగూడెం గ్రామంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి, ఈ పథకాల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు వందల యూనిట్ లోపు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకి నెలకి 2500 రూపాయలు, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు, ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణం కోసం 5 లక్షలు, వృద్ధాప్య పెన్షన్ 4000, వికలాంగులకు 6000 అందుతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలలో రెండు గ్యారెంటీలను బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకి పెంచడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో ఏర్పాటు చేసినటువంటి కేంద్రాల వద్దకు వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం జాలు కాలువ గ్రామాలలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్యం నిర్వహించారు. డాక్టర్ జయంతి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్యం నిర్వహించి అనంతరం గోకారం జాలు కాలువ గ్రామాల సర్పంచ్‌లు తుర్కపల్లి మాధవి సురేందర్ మద్దెల సందీప్ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు దివిస్ ఇంచార్జ్ వల్లూరి వెంకట్ రాజ్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - పల్లగోర్ల మోదీరాందేవ్ యాదవ్



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతు సమాజిక వేత్త బట్టు.రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగోర్ల రాందేవ్ యాదవ్ జిల్లా వైద్యాదికారి సుపరిండెంట్ చిన్నా నాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మాటలాడుతు జిల్లాలోని ప్రభుత్వ వైద్య శాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని,గర్భిణిలకు ఎప్పుకప్పుడు హెల్త్ చెకప్‌లు నిర్వహించాలని అందుకు కావలసిన అత్యదుని వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, కాలపరిమితి అయిపోచిన బెడ్ల స్థానంలో నూతన బెడ్లను తేవాలని, నాణ్యత కలిగిన మందులను రోగులకు అందించాలని కోరారు.24 గంటలు డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ చిన్నా నాయక్ మాటలాడుతు రోగులకు అన్ని రకాల సేవలను అందించడంలో ముందుంటామని తెల్పారు.

# సెంట్రల్ టెలికాం అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా రమణగొని శంకర్

## - ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ సెంట్రల్ టెలికాం అడ్వైజరి బోర్డు మెంబర్‌గా నియమితులు కావడం సంతోషదాయకమని 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పోలోజు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రమణ గోని శంకర్‌కి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కమిటీ సభ్యులు గోశిక పురుషోత్తం, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ వనం ధనుంజయ, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బడుగు కృష్ణ,బూతు అధ్యక్షులు గోశిక భావనఋషి, నాయకులు గోశిక మురళి, బుడ్డా సురేష్,అమృతం దశరథ, గోశిక నరహరి, వనం హరికృష్ణ, ఏ.మధు, ఊదరి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం అరు గ్యారంటీల పథకానికి

# ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి

## ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : అభయ హస్తం అరు గ్యారంటీ ల పథకానికి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి అని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు.గురువారం మండలంలోని కోరటికల్ గ్రామంలో అభయాసం 6 గ్యారంటీల ప్రజాపాలనను ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరూ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారులు దరఖాస్తు ఫారాలు నింపడంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రతి దరఖాసుదారుడు రసీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మిర్యాల లక్ష్మమ్మ బీరప్ప,గ్రామ సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మేకల విజయ భాస్కర్ ,పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ ,ఏపీఓ శ్రీనయ్య, అర్ఐ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

## వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన లో అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలని 100రోజుల లోపే అమలు చేస్తామన్నారు. ఉచిత గ్యాస్ పై అసత్య ప్రచారాలను ఎవరు నమ్మొద్దని అన్నారు. వెలిమినేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. గ్రామానికి అవసరమైన లింక్ రోడ్ల గూర్చి మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. గత ప్రభుత్వం 6.5కోట్ల అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మర్చిందన్నారు. గత ప్రభుత్వం గడిచిన 10 ఏళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వకుండా శిలాఫలకాలపై అభివృద్ధిని చూపి ప్రజలని మోసం చేసిందన్నారు. అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమ ధ్యేయంగా పని చేశారని అదే విధంగా ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పిలాయిపల్లి,ధర్మారెడ్డి, బునాధిగాని, ఉదయసముద్రం పై మంత్రులతో రివ్యూ జరిగిందని, నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టలని పూర్తి చేయాలని కృత నిచ్చయంతో ఉందన్నారు. గత ప్రభుత్వంలో పరిశ్రమలకి అడ్డగోలు అనుమతులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఫిలాయిపల్లి కాలువ పనులని త్వరలోనే పూర్తి చేయిస్తానని వెలిమినేడు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# కొండల్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోనాపురం రాజు





యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డిని గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తిరు మల తిరుపతి శేష వస్త్రము, అభిషేకం లడ్డు యాదగిరి గుట్టకు చెందిన కోనాపురం రాజు అందజేశారు. త్వరలోనే యాదగిరి గుట్టకు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటానని ఏనుముల కొండల్ రెడ్డితో అన్నారు. ఈ కార్యక్రమంలో కోనాపురం రాజు, వి.మహేందర్ చారి,గొంగిడి హరికృష్ణ ఉన్నారు.

# మల్లయ్య మరణం తీరని లోటు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : తక్కలపాడు గ్రామానికి చెందిన తీర్పాటి మల్లయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి అన్నారు. గురువారం మల్లయ్య మృత దేహానికి పూల మాలలు వేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదల నరేంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపాటి మల్లయ్య, కట్టంగూరి సురేంధర్ రెడ్డి, చెరుకు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో పాతగుట్టలో వైద్య పరీక్షలు ఆర్వీఎం చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ వైద్యులు ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వంటి మామిడి గ్రామానికి చెందిన ఆర్వీఎం చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ సహకారంతో మాజీ ఎంపీటీసీ సాదునేని మధుకర్ ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్టలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గర్భకోశం, మదుమేహం, మలేరియా, కలరా, డెంగ్యూ, గుండె, కాలేయం తో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. సుమారుగా 750 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన్నట్లు ఆర్వీఎం చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవళి, అపూర్వ, స్పూర్తి, జాస్మిన్, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేశ్ యాదవ్, మాజీ సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, నాయకులు గడ్డమీది సాయిలు, మాటూరి నవీన్, గడ్డమీది నర్సింహ్మా పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో రామానుజ జీయర్ స్వామి పూజలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : గురువారం శ్రీ యాదాద్రి లక్ష్మీ నారసింహ స్వామి వారి దివ్య సన్నిధికి శ్రీమదష్టాక్షరీ పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారు విచ్చేయగా దేవస్థానం వారు పూర్ణకుంభ స్వాగతం పలికి, గర్భాలయములో స్వయంభు నారసింహ స్వామివారి దర్శనాన్ని కల్పించి ఆలయ మర్యాదలతో సత్కరించడమైనది. ఆ తదుపరి దేవాలయ ముఖ మండపమున జీయర్ భక్తులం దరికీ వారి అనుగ్రహ భాషణమును కృప చేసి తరింపచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) 2024 నూతన డైరీ, క్యాలెండర్లను ఎంపీపీ దూదిపాల రేఖా రెడ్డి ఆవిష్కరించరు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు గని మళ్ళ శ్రీరాములు, సంఘం కార్యదర్శి చేపూరి సంజీవ కుమార్, రాష్ట్ర నాయకులు నల్ల నర్సింహ, జిల్లా నాయకులు కూడా దేవకుమార్, మండల నాయకులు బొడ్డుపల్లి వెంకట్, జెపి నరసింహారావు, మోహన్, క్రాంతి, జార్జి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దేవులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆచారాలకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై చర్య తీసుకోవాలి

## మా ఆచారాలకు అడ్డు పడుతున్నాడు

## విచారణ జరపాలి, కేసు నమోదు చేయాలి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : నూతన గృహ ప్రవేశం సందర్భంగా మత పెద్దలతో ప్రార్ధనలు చేస్తుండగా మండలంలోని కొలుముంతలపహడ్ గ్రామానికి చెందిన నెల్లికంటి గోపి అనే యువకుడు పోటోలు తీస్తూ మత ఆచారాలకు ఆటంకం ఇస్తున్నాడని వారిపై కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేసినట్లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని యునైటెడ్ క్రిష్టియన్ సొసైటీ మండల అధ్యక్షుడు ఆర్ జకరయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పాలసీ తల్లి కరణ కేంద్రం విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కోరినారు. వివాదాలకు కారణమవుతున్న ఓ వ్యక్తి పై పోలీసులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో క్రిస్టియన్ సొసైటీ సభ్యులు, మత పెద్దలు వంశిరాజ్, మార్క్, ఎలీష, పాలెంరాజు, సుధాకర్, ఎలస్వామి, ప్రసాద్ తదితరులున్నారు.

# ఉత్తటూరుగ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఉత్తటూరు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను ప్రజలు, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోళ్ళ స్వామి, జనంపల్లి ఎంపిటిసి సభ్యులు వేమవరపు సుధీర్ బాబు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అధికారులు,అంగాన్ వాడీ టిచర్, ఆశా వర్కర్, ప్రజలు పాల్గొన్నారు.

### తుర్కపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న

# మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలి

### వెంకటేష్ గౌడ్




తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి, కొనాపూర్, ఇబ్రహీపూర్,దత్తాయపల్లి, వేల్పుపల్లి గ్రామాల గుండా అక్రమంగా నడుస్తున్న మట్టి మాఫియా పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అక్రమంగా ఓవర్ లోడ్ లతో వె ళుతున్న టిప్పర్ వాహనాలను గ్రామస్తులతో కలిసి గరువారం దత్తాయపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట నిలుపుదల చేసి పోలీసులకు అప్పగించిన సందర్భంగా గ్రామస్తులతో వెళుతుండడంతో రోడ్డు పూర్తిగా ద్వంసం అయినట్టు తెలిపారు. అదే విధంగా గ్రామంలోని ప్రజలకు మంచినీటిని అందించే నీటి పైపులు కూడా ఎక్కడి కక్కడ పిగిలి నీరు రాక వారం రోజులు అవుతుందని ఆగ్రహించారు. ఈ దారి గుండా పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు టిప్పర్ వాహనాలకు భయాందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైన సంబంధిత అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యులు గిద్దే కరుణాకర్, ఉప సర్పంచ్ గొప్ప సిద్దారెడ్డి, వార్డు సభ్యులు జేరిపోతుల చంద్రయ్య, నాయకలు, గ్రామస్థులు, యువకులు దానబోయిన మల్లేశం, జేరి పోతుల కరుణాకర్, శ్రీరాములు, సత్తయ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌ని ఏర్పాటు చేయాలి

### పసుల అశోక్ యాదవ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పా టు చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ తుంగ తుర్తి శాసనసభ్యులు మందుల సామెల్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసించడానికి చాలా దూర ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుందనీ, ప్రవేట్ జూనియర్ కళాశాలలో అధిక ఫీజుల వలన పేద విద్యార్థులు విద్యకు దూరం కావడం జరుగుతుందనీ, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.దానికి ఎమ్మెల్యే సామేల్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బొల్క సైదులు,వాసుదేవ రెడ్డి,జటంగి గణేష్,మల్లయ్య,ఇరుగు కిరణ్, నెల్లుట్ల మహేష్,మోహన్ నాయక్, మరికంటి అశోక్, బంటు బద్రి, క్రాంతి, ప్రవీణ్, పాల్వాయి నాగరాజు, దిలీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### భువనగిరి పట్టణంలో అసంపూర్తిగా ఉన్న

# అంబెద్కర్ భవనంను పూర్తి చేయాలి



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల సందర్బంగా కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగిన ఎన్నికల సభలో ప్రస్తావించిన విధంగా, గెలచిన వెంటనే అంబెద్కర్ చౌరస్తాలో ఉన్న అంబెద్కర్ విగ్రహంను సెంటర్‌లో ఏర్పాటు చేస్తానని,అసంపూర్తిగా ఉన్న అంబెద్కర్ భవనంను గెలిచిన వెంటనే పూర్తి చేస్తానన్న హమీని వెంటనే అమలు చేయాలని కోరుతు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి వినతి పత్రంను ఇచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా ఐఖ్యవేదిక చైర్మన్ బట్టు రామచంద్రయ్య,జిల్లా ఐఖ్య వేదిక వైస్ చైర్మన్ బండారు రవి వర్దన్, పీపుల్స్ మానిటరింగ్ కమీటి రాష్ట్ర కన్వీనర్ సురపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహయ కార్యదర్శి, జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ తదితరలు పాల్గోన్నారు.

# ఎంపీపీ, కన్నెబోయిన జ్యోతి పై అవిశ్వాసం తెలియజేస్తూ ఆర్డిఓకు వినతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కన్నెబోయిన జ్యోతి పై అవిశ్వాసం ప్రకటిస్తూ పదిమంది ఎంపీటీసీ సభ్యులు గురువారం చౌటుప్పల్ ఆర్డీవో జగన్నాథ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీల యొక్క అభిప్రాయాలను పరిగణలోనికి తీసు కోకుండా, అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధుల దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, మండల పరిషత్ తీర్మానాలకు వ్యతిరేకంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. అందు వలన తాము పదిమంది ఎంపీటీసీలము రామన్నపేట మండల కేంద్రంలో సమా వేశమై ఆమెపై అవిశ్వాసము ప్రకటిస్తూ మద్దతు ఉపసంహరించుకుంటున్నామని వారు తెలిపారు. తక్షణమే ఆమెను మండల ప్రజా పరిషత్ ఆధ్యక్ష పదవి నుండి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. అవిశ్వాసం ప్రకటించిన ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పూస బాలమణి, బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్,మాదూరి జ్యోతి, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ, హర్షిని తదితరులున్నారు.

# శ్రీ రాముని జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శం

### – సర్పంచ్ గుండు మనిష్ గౌడ్

భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ : శ్రీ రాముని జీవితం ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయం అని భువనగిరి మండల పరిదిలోని వడాయిగూడెం గ్రామ సర్పంచ్ గుండు మనిష్ గౌడ్ అన్నారు.శ్రీరామ జన్మ భూమి పూజిత అక్షితల వితరణలో



భాగంగా విశ్వహిందూ పరిషత్ నాయకులతో కలసి గడప గడపుకు తిరిగి అక్షితల వితరణ చేసి పాల్గోని మాటలాడుతు శ్రీరాముని మందిరం స్వాభిమాన సంకేతంగా అయోద్యలొ శ్రీరామ భవ్య మందిరం నిర్మాణం పూర్తి చేసుకుని ఈనెల 22న అయోద్యలో ప్రాణ ప్రతిష్టతో మళ్లి రామరాజ్యం వెలుగొంది మానవాళికి వచ్చిన కష్టాలను తోలగిపోతాయని తెల్పారు.ఈ సందర్బంగా జనవరి 22వ తేదిన గ్రామ ప్రజలందరు ప్రతి ఇంటిలో దీపాలను వెలుగించుకోవాలని కోరారు.ఈ సందర్బంగా పలువురు మాటలాడుతు శ్రీరామ భవ్య మందిరం నిర్మాణం కోసం గ్రామ సర్పంచ్ ఇంటింటికి తిరిగి నిధులను సేకరించి,తన 6నెలల సర్పంచ్ గౌరవ వేతనంను నిధిగా పంపిన మానవతావాది అని కొనియాడినారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి సుక్కుల శ్రీశైల్యం యాదవ్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్,శ్రీ కృష్ణ యూత్ అసోసియోషన్ అధ్యక్షులు మాటూరి ఉపేందర్ గౌడ్,శ్రీ దుర్గామాత ఉత్సవ కమీటి అద్యక్షులు బబ్బురి సుమన్ గౌడ్, ప్రదాన కార్యదర్శి నీల అంజనేయులు, శెట్టి స్వామి, సీఈవో నోముల నరసింహ యాదవ్, ఏషబోయిన శ్రీశైల్యం యాదవ్, వంశీ యాదవ్, శెట్టి పవన్ యాదవ్, కోట శేఖర్ పాల్గోన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### వైద్యాధికారి ఆశ్రిత



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆరోగ్య భారత్‌ను ఏర్పాటు చేయాలని సదుద్దేశంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి ఆశ్రిత అన్నారు. మండల కేంద్రముతో పాటు వెంకేపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు.ప్రజలందరికీ వివిధ రకాల రక్త పరీక్షలను నిర్వహించి సంబంధిత మందులను అందజేయడం జరుగుతుందని ముఖ్యంగా 19 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు ఆరోగ్య పరమైన రక్త పరీక్షలను చేయించుకోవాలని విషయం పై అవగాహన కల్పించారు. రోజుకు రెండు గ్రామాల చొప్పున అన్ని గ్రామాలను పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాప రవికుమార్, మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, రాజ బహదూర్ రెడ్డి, చిన్ని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల మండలం వైకుంటపురం గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో తక్కెళ్ళ నాగార్జున మాట్లాడుతూ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు కేవలం అర్హులైన ధనవంతులకు ఇచ్చి అర్హతలేని నిరుపేదకలకు అందని ద్రాక్ష లాగా చేసి నిరుపేదలకు అన్యాయం చేశారని కేవలం భూస్వాములకు పార్టీ కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ పథకాలు ఇచ్చి ప్రజా ప్రభుత్వం చేయకుండా నిజమైన లబ్ధిదారును ప్రభుత్వ అధికార యంత్రాంగానికి అప్పుజెప్పి నజమైన వారిని గుర్తించి నిరుపేదలకు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

**చివ్వెంల ః** ఆరు గ్యారెంటీల అమలుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో



అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చందుపట్ల (బి) అక్కలదేవి గూడెం, వట్టిఖమ్మ పహాడ్, సేవలల్ తండ, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని డిఎం డబ్ల్యూఓ సందర్శించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులు మందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లో అందించాలన్నారు. జనవరి 6, 2024 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్ర 6 గంటల వరకు ప్రజాపాలన సభలు రెండు బృందాలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జీరాక్స్ ప్రతులు జతపరాచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ శ్రీనివాసరావు, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీఓ టి.గోపి, డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ, ఆర్ఐ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పుట్ట గురువేందర్, బోయిల కృష్ణ, కవిత అనిల్, కరుణా శ్యాసన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరవత్ వీరన్న నాయక్ పాల్గొన్నారు.

**భువనగిరి టౌన్ ః** ఇటివల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన "ఆరు



గ్యారంటి"పథకాలను తన వార్డు 8వ వార్డులో ప్రతి గడప గడపుకు తీసుకుపోయి ప్రజలకు అందించం జరుగుతుందని వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి అన్నారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ పంగరెక్క స్వామి మాటలాడుతు ఈ ఆరు గ్యారంటి పథకాలతో ప్రజలలో కాంగ్రేస్ పార్టీ పట్ల విశ్వాసం పెరిగినది, ఈ పథకాలతో ప్రజల జీవన స్ఢీతిగతులు మెరుగు పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమములో కో-అప్షన్ సభ్యులు సబిత గోపాల్, సుదర్శన్, సత్యనారాయణ, వార్డు ప్రజలు పాల్గోన్నారు.

**తిరుమలగిరి ః** ఆరు గ్యారెంటీల అమలు... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తుందని యువ జన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజైన గురువారం తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను



అధికారంలో వచ్చిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల రూపాయలకు పెంపు, వంటి రెండు గ్యారెంటీలలో అమలు చేయడం జరిగిందన్నారు. మరిన్ని గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రజల వద్దకు పాలన తీసుకొని రావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హులైన గ్రామస్తుల నుండి దరఖాస్తు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేరావత్ కొండ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ బిచ్చాలు నాయక్, మేరావత్ నాగేందర్ నాయక్, అధికారులు జానకి రాములు, నరేందర్, జ్యోతి, సత్యనారాయణ, కనకతార, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 16 వార్డుల్లో ప్రజా పాలన




అభయహస్తం 06, గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఆర్డీవో జగన్నాధ రావు పాల్గొని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 06, గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాలు అందరికీ చెందుతాయని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఎంత అభివృద్ధి చేసిందో ఇప్పుడు కూడా అలాంటి అభివృద్ధి అందించడం కోసం ప్రజల వద్దకు రావడం జరిగినదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో జగన్నాథం రావు,ఫారెస్ట్ ఆఫీసర్ పద్మజారాణి, మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ ధనుంజయ, కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్, పొలోజు శ్రీధర బాబు, గోపగొని లక్ష్మణ్, నాయకులు మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, ఆవుల ఏసుదాసు, కానుగుల వెంకటయ్య, బడుగు ఎండి కలీల్, హరిఫ్,రియాస్, రాకేష్ రెడ్డి, రాఘువేంద్ర, చిలివేరు కృష్ణ, వివిధ శాఖల అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** ప్రతి పేదవాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల



పథకంలో ప్రతి పథకానికి హరుడు అవుతాడని పి ఎ సి ఎస్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొర్ర తండ గ్రామ పంచాయతీలో ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి పాల్గొని మాట్లాడినారు. అంతేకాకుండా గురువారం ప్రజా పాలనలో లబ్ధిదారుల నుండి కొండమల్లేపల్లి, కోల్ ముంతల పహాడ్, కోర్ర తండా గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన దరఖాస్తులు 2680 స్వీకరించినట్లు ఎంపీడీవో బాలరాజు రెడ్డి తెలిపారు. కోల్ ముంతపాడు గ్రామపంచాయతీలో 496, కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో 1916, కొర్రతండా గ్రామపంచాయతీలో 268 దరఖాస్తులు చొప్పున స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్రతండా సర్పంచ్ లచ్చిరామ్ నాయక్, స్పెషల్ అధికారి ఎంపిఓ అధికారిని, కొర్ర నాగరాజ్ నాయక్, లల్సింగ్ నాయక్, ఉపసర్పంచ్ లలిత పాండు, పంచాయితీ సెక్రటరీ అధికారులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14 వ వార్డులో అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ సంధగళ్ళ విజయ సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఆరోగ్యశ్రీ, 10 లక్షల బీమా పథకాలను అమలు చేసిందన్నారు. మేనిఫెస్టోలోని 6 గ్యారంటీల పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారానికి సంబంధిత జిరాక్స్ పత్రాలను జత చేసి అధికారులకు అందజేసి లబ్ధి పొందాలని సూచించారు. అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాబా షరీఫ్, పోలోజు శ్రీధర్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** ప్రజాపాలన కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని



స్పెషల్ ఆఫీసర్ జగ్గు నాయక్, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి కోరినారు. గురువారం మండల పరిధిలోని గానుగ గానుగ బండ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసి పలు సలహాలు సూచనలు చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ వారి యొక్క దరఖాస్తులను కౌంటర్లలో ఇచ్చి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రతి ఒక్కరూ క్యూ లైన్‌లో ఉండి దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు గ్రామస్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా స్వచ్ఛందంగా ఫామ్స్ నింపి ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామస్తులకు టెంటు మంచినీటి సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత రాములు గౌడ్ ఉప సర్పంచ్ పరమేష్ మండల వార్డు సభ్యులు మహమ్మద్ అలీ జిలానీ పంచాయతీ సెక్రెటరీ కృష్ణ మండల నాయకుడు రుద్ర రామచంద్రు గ్రామ శాఖ అధ్యక్షుడు బోరా జలంధర్ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

## శాసనసభ్యులు మందుల సామేల్

నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద వాడికి ప్రజా సంక్షేమ పథకాలు అందించడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభకు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అతి త్వరగా నెరవేర్చడానికే ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందబోతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తు ఫారంలను లబ్ధిదారులు సరైన విధానంలో పూర్తిచేసి జిరాక్స్ ప్రతులను జతపరిచి అధికారులకు అందజేసి రసీదును తప్పక పొందవలెనని సూచించారు. అనంతరం అధికారులు ప్రజాపాలన కార్యక్రమ విధివిధానాలను ప్రజలకు చదివి వినిపించారు. తదుపరి దరఖాస్తుల స్వీకరణము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, డిఆర్‌డిఏపిడి కిరణ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఇందిరా, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు ఇందిరాల జ్యోతికి ఘనంగా సన్మానం

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు ఇందిరాల జ్యోతిని కళాబంధు డాక్టర్ టి. సుబ్బిరామిరెడ్డి సేవా కళాపీఠం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సావిత్రిభాయిపూలే జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఇందిరాల జ్యోతిని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూర్య సీతక్క బిసి సంక్షేమ సంఘం నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును అందజేసిన సందర్భంగా గురువారం హుజూర్‌నగర్ మండలంలోని వింగగిరి హై స్కూల్ నందు కళ బంధు డా॥ టి . సుబ్బిరామిరెడ్డి సేవా కళాపీఠం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సుతారి శ్రీనివాసరావు ఘనంగా గజమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు రావడం హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామానికి సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పత్తిపాటి శ్రీనివాసరావు, ఊదారి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు జరుగుతు న్నాయి. గురువారం తెల్లవారుజామున భక్తులు, పెరికవాడ, వంజారి వాడ, గంచుబాయి వీధి, శివాలయం వీధుల్లో గోదాదేవి పల్లకి సేవతో నగర సంకీర్తన నిర్వహించారు. శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి అర్చకులు గోపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన పాశురాన్ని పఠించి ఈ పాశురంలోని తాత్పర్యాన్ని అర్చకులు గోపి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్, బైరబోయిన రమేష్, కణాతల శశిధర్ రెడ్డి,గంజీ ఉపేందర్,గంజీ నరేష్, నర్సింహా చారి పాల్గొన్నారు.

# కొమ్మాయిగుడంలో ప్రజా పాలన

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కొమ్మాయిగుడం గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలు, ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్, గ్రామ సర్పంచ్ జెల్లెల లక్ష్మమ్మ పెంటయ్య, ఎంపిటిసి సభ్యురాలు వనం హర్షిని చంద్రశేఖర్, గ్రామ ఉప సర్పంచ్ బెల్లి అంజయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి పోశబోయిన లావణ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరు గ్యారంటీల పథకాల కోసం ధరఖాస్తు చేసుకోవాలి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారెంటీ పథకాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని, కాంగ్రెస్ జిల్లా నాయకులు, ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర నాయకులు, ప్రముఖ విద్యావేత్త మారేపల్లి మల్లారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. అర్హులైన ప్రతి పేద వానికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందితాయని ఎలాంటి ఆందోళన చెందవద్దని, మారేపల్లి మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కూనూరు కృష్ణ గౌడ్, ఎర్ర శేఖర్, పోలగొని నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# సామ్యూల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాస్టర్ వి.ఏసయ్య

కోదాడ, మేజర్‌న్యూస్ : సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జి సామ్యూల్ 80వ పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. జిల్లా యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ రెవరెండ్ వి.ఏసయ్య ప్రేమపూర్వకంగా సామ్యూల్‌ను సన్మానించి, జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. దైవజనులు సామ్యూల్ జీవితం క్రైస్తవ సమాజానికి స్ఫూర్తిని స్తుందన్నారు. దైవజనులు సామ్యూల్ అందరికి ఆదర్శనీయమని కొనియాడారు.

# సంఘం అభివృద్ధి కృషి చేస్తా

## సామినేని శ్రీనివాసరావు

## పిఆర్‌టియుటి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు

నడిగూడెం, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పిఆర్ టియు సంఘాన్ని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్రపి ఆర్‌టియు అసోసియేట్ అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన సామినేని శ్రీనివాసరావు అన్నారు నడిగూడెం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన పిఆర్టియు సంఘ సమావేశంలో నడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న సామినేని శ్రీనివాసరావు ను పిఆర్టియు సంఘం సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడుగా తనను ఎన్నిక చేసినటట్లు తెలిపారు.ఎన్నిక అనంతరం మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ సామినేని శ్రీనివాసరావు చేత ప్రమాణస్వీకారం ఎంపిక చేసినట్లు తెలిపారు. మరొకసారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నిక చేయటం పట్ల సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జోతుల చంద్రశేఖర్, రామలింగారెడ్డి, గౌరవ అధ్యక్షులు బి.కోటయ్య జిల్లా అసోసియేట్ అధ్యక్షులంలో ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్‌కోదాడ మునగాల చిలుకూరు అనంతగిరి మేళ్ల చెరువు,అంకులయ్య నాగేశ్వరరావు మరియు ముధు, దొంగరి లక్ష్మీనారాయణ, సైదా,రెహమాన్ శేఖర్,నరసింహారెడ్డి, కాసిం జహీర్ ఖన్,మోహన్ రెడ్డి,వెంకట్ రెడ్డి ఎర్ర కృష్ణారెడ్డి, ఎం ప్రభాకర్ కె.వి.బ్రహ్మానందం, దొంగరి లింగయ్య, రామారావు, బత్తిని గోపి, గడ్డం కృష్ణారెడ్డి, సాదే లక్ష్మీనారాయణ, పందిరి రవీందర్ రెడ్డి తదితురులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# సమాచార హక్కు పరిరక్షణ సమితి 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

*నల్లగొండ జిల్లా బ్యూరో*

సమాచార హక్కు పరిరక్షణ సమితి 2024 క్యాలెండర్ ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర హైకోర్టులో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మర బోయిన కేశవులు, కార్మిక శాఖ తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది డీఎల్ పాండ, సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రెటరీ జనరల్ డా. పప్పుల ధర్మరాజులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జస్టిస్ సూరేపల్లి నందా మాట్లాడుతూ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక కార్యక్రమాలను అభినందించారు. చట్టాలపై హక్కులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన చైతన్యం కల్పించాలని సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డా.బొమ్మర బోయిన కేశవులు మాట్లాడుతూ 2009 నుంచి సంస్థ చేపట్టిన కార్యకలాపాలను, ఇటీవల జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ చేపట్టిన ఓటరు చైతన్య కార్యక్రమాలు, అవగాహన సదస్సులను వివరించారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా సమాచార హక్కు పరిరక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. 2024 సంవత్సరంలో కూడా తమ సంస్థ విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి అధికార ప్రతినిధి పోలగోని శివాజీగౌడ్, మహాత్మాగాంధీ లా కళాశాల విద్యార్థి పప్పుల సునీత్, కృపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కోదాడ, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. శ్రీరంగాపురంలో 3వ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్, పౌష్టికాహారం పంపిణీని పరిశీలించారు. అనం తరం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

# శ్రీనివాసులు ఎంపిక పట్ల హర్షం

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కోదాడ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సోమపంగు శ్రీనివాసులు రాష్ట్ర పోలీసు సేవా పథకానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చైతన్య సమితి నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వేదిక నాయకులంతా కలిసి శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. సోమపంగు వెంకటయ్య, అద్దోజు శ్రీనివాస్ చారి, షేక్ మస్తాన్, శివదాసు శ్రీహరి, పంది తిరపయ్య, చలిగంటి రామారావు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల అందజేత

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : హెచ్‌పీసీఎల్ సూర్యాపేట ఆధ్వర్యంలో కాపుగల్లు పీహెచ్‌సీకి రెండు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు అందజేశారు. హెచ్‌పీసీఎల్ డీజీఎం అంక య్య మాట్లాడారు. హెచ్‌పీసీఎల్ ఆఫీసర్ గౌతమ్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చివేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోదీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016–17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోదీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్పులనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మ ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా.

# ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ డాక్టర్ జావేద్ అలీకి 'జేసీ బోస్ ఫెలోషిప్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్ వీ పీ ఈ ఐ) లో క్లినిషియన్ సైంటిస్ట్ గా పని చేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ జావేద్ అలీని 'జేసీ బోస్ ఫెలోషిప్‌తో సత్కరించారు. నేత్ర వైద్యంలోని డాక్రియాలజీలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ ఫెలోషిప్‌ను సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డ్ (ఎస్ ఈ ఆర్ బీ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (భారత ప్రభుత్వం) అందజేసింది. ప్రముఖ శాస్త్రవేత్త సర్ జగదీష్ చంద్రబోస్ పేరు మీదుగా ఈ ఫెలోషిప్ ను అందజేశారు. ఆయన తన పరిశోధనకు నెలకు రూ. 25 వేల చొప్పున ఫెలోషిప్, ఐదేళ్ల పాటు ఏడాదికి రూ.15 లక్షల రీసెర్చ్ గ్రాంట్‌ను అందుకుంటారు. ఇన్‌స్టిట్యూట్ కూడా ప్రతి ఏడాది ఓవర్‌హెడ్ ఫండింగ్ కూడా పొందుతుంది.డాక్టర్ జావేద్ అలీ, ఓక్యులోప్లాస్టిక్ సర్జరీ, లాక్రిమల్ డ్రైనేజ్ సైన్సెస్‌లో గ్లోబల్ లీడర్, ఎల్ వీ పీ ఈ ఐ లో గోవింద్రం సెక్సరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డాక్రియాలజీకి అధిపతిగా ఉన్నారు. నేత్ర వైద్యంలో జర్నల్ సెమినార్లకు ఎడిటర్ ఇన్ చీఫ్‌గా వ్యవహరించారు. అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ ఫెలోషిప్ అవార్డు, శాంతి స్వరూప్ భట్నాగర్ ప్రైజ్ అందుకున్నారు. లాక్రిమల్ సర్జరీపై సమగ్ర పాఠ్య పుస్తకంతో సహా 605 ప్రచురణలతో నేత్ర వైద్యంపై జావేద్ అలీ ప్రభావం ఎంతగానో ఉంది.ఈ సందర్భంగా డాక్టర్ జావేద్ అలీ మాట్లాడుతూ జేసీ బోస్ ఫెలోషిప్ అందుకోవడం చాలా గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఇది నేత్ర వైద్యంలో డాక్రియాలజీని అభివృ ద్ధి చేయడం ప్రాముఖ్యతను చెబుతుందన్నారు. కంటి సంరక్షణలో పరిశోధన, ఆవిష్కరణలను ముందుకు తీసుకురావాలనే నా నిబద్ధతకు ఈ అవార్డు ఆజ్యం పోసిందన్నారు. లాక్రిమల్ డ్రైనేజ్ సైన్స్ ను అర్థం చేసుకోవడంలోనూ లోతుగా పరిశోధించడంలోనూ రోగుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయడంలోనూ అద్భుతమైన పురోగతికి దోహదం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు.ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ డాక్రియాలజీ విభాగంలో డాక్టర్ జావేద్ అలీ అసమానమైన సేవ చేశారన్నారు. ఆయన అంకితభావం ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును సంపాదించిపెట్టిందని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన జేసీ బోస్ ఫెలోషిప్‌ను అందుకున్నందుకు డాక్టర్ జావేద్ అలీకి ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ తరవున హృ దయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. డాక్టర్ అలీ ఈ రంగంలో చేసిన తిరుగులేని కృ షి, నిబద్ధత ప్రశంసనీయమైనదన్నారు.

# బ్రేక్స్ ఇండియా రెవియా బ్రాండ్లో గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీదారు, సరఫరాదారుగా పేరు పొందిన బ్రేక్స్ ఇండియా సరికొత్త బ్రాండ్ 'రెవియా' క్రింద గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల చేసినట్లు బ్రేక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుజిత్ నాయక్ తెలిపారు. మూడు బిలియన్ల డాలర్ల టీఎస్ఎఫ్ సమూ హంలో బ్రేక్స్ ఇండియా భాగమన్నారు. బ్రేక్స్ ఇండి యాలో నాణ్యత, భద్రతపై దృ ష్టి పెడుతున్నామని తెలిపారు. ఇది మా సరికొత్త బ్రాండ్ రెవియాకు కూడా మా బ్రాండ్ వాగ్దానం చేస్తుందన్నారు. ఇది మా కస్టమర్‌లకు ఎంతగానో స్ఫూర్తినిస్తుందన్నారు. మా బ్రాండ్‌ను పెంచుకోవడంలో భాగంగా ఇప్పుడు గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్‌ను పరిచయం చేస్తున్నామని తెలిపారు. ప్యాసింజర్ కార్లు, వాణిజ్య వాహనాల కస్టమర్లకు అందుబాటులో ఉంటుందన్నారు. మొదటి దశలో రెండు గ్రేడ్‌లు 80డబ్ల్యు90, 85డబ్ల్యు140 ప్రవేశపెడతున్నామని పేర్కొన్నారు. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోవడానికి, గరిష్ట రక్షణను అందించడానికి రూపొందించబడ్డాయన్నారు. 85డబ్ల్యు140 సరికొత్త ఏపీఐ జీఎల్ 5 స్పెసిఫికేషన్‌లకు అనుగుణంగా రూపొందించబడిందని తెలిపారు.

# ఆహుతులను అలరించిన శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం భక్త సమాజం వారి ఆద్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం వారి సహకారంతో స్థానిక గ్రంథాలయ భవన ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. బుధవారం సాయంత్రం నిర్వహించిన ఈకార్యక్రమానికి వేద పండితులు వేముల రాజేశ్వర్‌రావు, సిహెచ్‌విఆర్‌కె మూర్తి, బి. వెంకటేశం, ఎన్. రాజేందర్, ఎమ్. గోవర్ధన్, సుగ్గున శ్రీ రాములు, శ్రీనివాసపురం కాలనీ మహిళా భక్తులు విజయదుర్గ, మహిళా మండలి సభ్యులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కర్త ఎన్. రామచంద్ర మూర్తిని శాలువాతో సత్కరించారు. ప్రవచన సప్తాహం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందని ఈ సందర్భంగా కాలనీ వాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన శ్రీకృష్ణ యాదవ్-శ్రీనివాస్‌గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి,దేవాలయం ప్రధాన కార్యదర్శి కృష్ణా యాదవ్,వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్,శ్రీనివాస్‌చారీల చేతులమీదుగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు.

# సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సైదులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంలోనే మొట్ట మొదటి మహిళా టీచర్‌గా సావి త్రిబా యి నాడు దేశంలోని మహి ళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దిన ఘనత కేవలం సావి త్రిబాయి పూలేకే దక్కు తుందని,నేటి మహిళలు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కులీకుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సైదులు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సావిత్రిబాయి పూలేకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోతుల రాజేందర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆంగ్ల నూతన సంవత్సరం 2024 సందర్భంగా శేరిలింగంపల్లి నియో జకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోతుల రాజేందర్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కళలతోనే చదువులో ప్రగతి సాధ్యం!-రాగాఫైన్ ఆర్ట్స్ 'రాగరంజని'

రాగఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ రాగరంజని అకాడమీ బాలలతో అకాడమీలో న్యూఇయర్ సెలబ్రేషన్స్ చేసారు.సొసైటీ,పారెంట్స్, పిల్లలకు రాగరంజని శుభాకాంక్షలు తెలిపారు. బాలల హె ల్త్ ,మైండ్ మంచిగా ఉండాలని ఆమె కోరారు.పిల్లలు భక్తిపాటలను ఆలపించారు.సర్వేజన సుఖినోభవంతు అని బాలలు ప్రార్థించారు.సందడి చేసారు.రాగరంజని మాట్లాడుతూ ఈయేడు రాగరంజని ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను పెంచుతామన్నారు. బాలలకు మంచి కీర్తి రావాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు.అకాడమీకి పారెంట్స్ తమ పిల్లలను శిక్షణకు పంపి సహకరిస్తున్నందుకు రాగరంజని కృతజ్ఞతలు తెలిపారు. కళలు, దైవభక్తి బాలల్లో గొప్ప వ్యక్తిత్వాన్ని ఇస్తాయని, దాంతో బాలల కెరీర్‌లో మంచి ఫలితాలు వస్తాయన్నారు.కళల్లో రాణించిన బాలలు చదువుల్లో ముందుంటారని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని రాగరంజని అన్నారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్‌న్యూస్

సింగరేణి కోల్ మెయిన్స్ సీఎండి గా నియమితులైన సందర్భంగా ఐఆర్ఎస్ ఎన్. బలరాం ని టిపిసిసి సెక్రెటరీ సూరజ్ తివారి, టీపీసీసీ ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఫిబ్రవరి 11న పరిషత్‌లో వచన కవిత అధ్యయన శిబిరం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ సారస్వత పరిషత్తు ఇటీవల నిర్వహించిన యువ రచయితల సమ్మేళనానికి కొనసాగింపుగా ఫిబ్రవరి11వ తేదీ న యువ కవయిత్రులకు వచన కవిత్వంలో అధ్యయన శిబిరం నిర్వహించాలని నిర్ణయించారు. హైదరాబాదులో ఆబిడ్స్ తిలక్ రోడ్ లోని పరిషత్ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు సాగే ఈ శిబిరంలో కవిత్వ భాషా శైలి, శీర్షిక,వస్తువు, శిల్పం, ఎత్తుగడ, నిర్వహణ, ముగింపు మొదలైన అంశాలపై ప్రముఖ కవులు, విమర్శకులు శిక్షణ ఇస్తారు. యువ రచయితల సమ్మేళనంలో పాల్గొన్న కవయిత్రుల్లో సుమారు 50 మందిని వారి కవితల ఆధారంగా ఎంపిక చేసామని, ఇంకా ఎవరైనా పాల్గొనదలిస్తే ఇటీవల రాసిన స్వీయ కవితను, ఇతర వివరాలతో దరఖాస్తు పంపితే ఎంపిక చేస్తామని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను 9603727234 వాట్సాప్ నెంబరుకు ఈనెల 12వ తేదీలోగా పంపాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

# సెల్లర్ నిర్మాణాన్ని కూల్చేసిన కూకట్ పల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ లోని హెచ్ఎమ్ టి శాతవాహన నగర్ లో అక్రమంగా నిర్మిస్తున్న సెల్లర్ ను కూకట్ పల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం కూల్చివేశారు. టౌన్ ప్లానింగ్ డెమోషన్ డి.సి.పి సుస్మిత మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఎస్ సోమేశ్వర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాళ్ళు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య



# అర్హులకు అభయహస్తం అందుతుంది

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చిన అభయహస్తం హామీలో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వీకరణ లో భాగంగా గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడానికి బారులు తిరిగి ఉండగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పరిశీలించారు. దేవరకొండ నియోజకవర్గంలో అర్హులందరికీ అభయ హస్తం పథకం అందుతుంది అని అన్నారు. లబ్ధిదారుల నుండి దరఖాస్తు ఫామ్ లను స్వయంగా శాసనసభ్యులు బాలు నాయక్ స్వీకరించి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అభయహస్తం దరఖాస్తు ఫారం ఉచితంగా అందిస్తుందని ఎక్కడైనా జిరాక్స్ సెంటర్లలో, మరోచోట అయిన విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని పోలీస్ డిపార్ట్మెంట్‌కు సూచించారు. రేషన్ కార్డు లేని వారు కూడా వైట్ పేపర్ పై రేషన్ కార్డ్ కోరుతూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా పైరవీలు చేస్తాము అంటే నమ్మవద్దని అర్హులయితే ప్రభుత్వమే గుర్తించి లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పిస్తుందని ఎవరైనా అపోహలను నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ దివ్య రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, రైతు సహకార సంఘం చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గంధం సురేష్,ఎం ఏ సిరాజ్ ఖాన్, కసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్ రెడ్డి, కోట్ల జగదీష్, బూడిద మల్లేష్ యాదవ్, నాయిని ప్రభాకర్ రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, వస్కుల బక్కలయ్య, యం.ఏ ఖైజర్ ఖాన్, అందుగుల ముత్యాలు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వీరబాబు తదితరులు ఉన్నారు.

# కొత్త బాలరాజును పరామర్శించిన ఎమ్మెల్యే



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణం లోని 35వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎంబీసీ జిల్లా ఆద్యక్షులు కొత్త బాలరాజు తల్లి మరణించడంతో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పోయి వారి కుటుంబంను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ధైర్యంను అందించారు. తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.వీరి వెంట వార్డు కౌన్సిలర్ తంగళపల్లి శ్రీవాణి రవికుమార్,భువనగిరి మున్సిపాల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్,బీసీ సంఘం ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు మాటూరి అశోక్,బీడీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,ఎలిగే నరేష్, గోవర్ధన్, శ్రీధర్, రమేష్, బెండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పధకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలి

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి




భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటివల తీసుకువచ్చిన "ఆరు గ్యారంటి పధకాలను"ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కోరారు.ఈ సందర్బంగా భువనగిరి పట్టణంలోని ,6,9,12,35 వార్డులలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమములో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోని మాటలాడుతు ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ ఆరు గ్యారంటి పధకాలను ప్రతి ఒక్కరికి అందించాలన్న మంచి ఉద్దేశ్యంతో ఈనెల 6వ తేది వరకు ధరఖాస్తులను తీసుకుంటున్నామని, అందుకు ప్రతి ఒక్కరు అర్హులైన వారు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి ధరఖాస్తులను తీసుకుంటారని తెల్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హమీలలో ఇచ్చిన విధంగా అమలు చేయడం చాలా సంతోషకరంగా ఉన్నదని అన్నారు.ప్రజలందరు సంతోషం వ్యక్తపరుస్తున్నారని తెల్పారు. ఈ కార్యక్రమములో పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గోన్నారు.

## "క్రైస్తవ పరిరక్షణా సమితి"

# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆలేరు ఎస్ఐ



భువనగిరి(ఆలేరు), మేజర్‌న్యూస్ : 2024వ సంవత్సరపు "క్రైస్తవ పరిరక్షణా సమితి" క్యాలెండర్‌ను ఆలేరు ఎస్ఐ ఆవిష్కరించారు.ముందుగా సమితి సలహదారుడు ఒగ్గు క్రిస్టోఫర్ ఆద్వర్యంలో ఎస్ఐను శాలువాతో ఘనంగా సన్మానించి అనంతరం కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమములో ఆలేరు మండల పాస్టర్ల ఆధ్యక్షులు జీవరత్నం,నియోజక వర్గ ఉపాధ్యక్షులు పీటర్,పాస్టర్లు క్రిస్టోఫర్,మామిడి ప్రసాద్,ప్రేమ్,భూషణం తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

# బిఎస్పి జిల్లా అధ్యక్షుడు ఏకుల రాజారావుకి ఘన సన్మానం

దేవరకొండ, మేజర్‌న్యూస్ : స్థానిక దేవరకొండ పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నల్లగొండ జిల్లా బహుజన్ సమాజ్‌పార్టీ నూతనంగా జిల్లా



అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ ఏకుల రాజారావును ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాల్వాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఇతను స్కూల్ టీచర్‌గా, జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్‌గా,అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఇంకా డిగ్రీ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా ప్రస్తుతము రిటైర్డ్. ఇతను ఉద్యోగం చేస్తూ విద్యార్థి లోకానికి ప్రజలకు అనేక రకమైన ప్రజా సమస్యల కోసం పోరాటం చేసి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకుడిగా బహుజన నాయకుడుగా ప్రజాస్వామ్య వాదిగా తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల దళిత వర్గాల క్షేమం కోసం ఎనలేని పోరాటం చేసిన వ్యక్తికి బహుజన్ నాయకుడిగా గుర్తించి ఇతనికి బీఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేశారు. సన్మానించిన వారిలో ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు సొల్లేటి భాస్కరాచారి, ముదిరాజు సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పున్న శ్రీను, ఉద్యోగుల సంఘం లింగంపల్లి మధు, నాయిని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంధుల అక్షర ప్రదాత లూయిూ బ్రెయిలీ జయంతి వేడుకలు

నల్లగొండ జిల్లా బ్యూరో



అందుల అక్షర ప్రదాత లూయిూ బ్రెయిలీ 215 జన్మదిన వేడుకలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి కె.వి.కృష్ణవేణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిణి కాళిందిని లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాల గురించి ఆలోచిస్తూ తను 175 ఏళ్ల క్రితం చనిపోయినప్పటికీ అంద సమాజం కోసం ముందుచూపుతో ఆలోచించడం పట్ల నిబద్ధత స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు. తన కంటి చూపును కోల్పోయినప్పటికీ సమాజం పట్ల మందు చూపుతో ఆలోచించడం తన యొక్క జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందని వివాహ ప్రోత్సాహకాలు, బస్పాసులు, పెన్షన్లు మొదలగు సదుపాయాలను, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భఃగా ఉత్తమ అంద ఉద్యోగికి బాలయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు క్రాంతి కుమార్, సైదులు, మహిళా శిశు సంక్షేమ దివ్యాగుల వయోవృద్దుల శాఖ సిబ్బంది శ్రీహరి, వెంకటరరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం నల్గొండ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, పొదిల్లా కృష్ణ వెంపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

